గాంధీ హాస్పటల్, సికింద్రాబాద్ నందు

# నిత్య అన్నదాన పథకం

## ప్రారంభం

తేది. 16-06-2016, గురువారం మద్యాహ్నం 4 గం.లకు గాంధి హాస్పటల్ ఆవరణలో గల శివానంద విశ్రాంతి భవనం నందు రోగి సహాయకులకు (పేషెంట్ అటెండెంట్) ప్రతి రోజు సాయంత్రం ఉచిత అన్నదాన పథకము ప్రారంభించబడుచున్నది.

**సుఖీభవ** - స్వచ్ఛంద సేవా సంస్థ వారు రోగి సహాయకులకు ప్రతిరోజు రాత్రి 7 గం.లకు ఉచిత భోజనము ఏర్పాటు చేయుచున్నారు.

**ముఖ్య అతిధి :**

శ్రీ డా. లక్ష్మా రెడ్డి గారు, వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు, తెలంగాణా ప్రభుత్వం.

**విశిష్ఠ అతిధులు :**

శ్రీ టి. పద్మారావు గారు, అబ్కారి శాఖామాత్యులు, తెలంగాణ ప్రభుత్వం.

శ్రీ డా. కె. లక్ష్మణ్ గారు, ఎం.ఎల్.ఎ., బి.జె.పి. స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ గారు, చలనచిత్ర పరిశ్రమ శాఖామాత్యులు, తెలంగాణ ప్రభుత్వం.

డా. జె. వెంకటేశ్వర రెడ్డి గారు, సూపరింటెండెంట్, గాంధీ హాస్పటల్.

డా. గౌడ జనార్ధన్ గారు, సేవా భారతి, రాష్ట్ర అధ్యక్షులు.

డా. రమణి గారు, వైద్య విద్యా సంచాలకులు, తెలంగాణ ప్రభుత్వం.

మరియు గాంధీ హాస్పటల్ కు చెందిన డాక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొనెదరు.

**సుఖీభవ** - స్వచ్ఛంద సేవా సంస్థ
గాంధినగర్, హైదరాబాద్ - 500 080.
ఫోన్స్. 9492385240, 040-65946464
Web : www.sukheebhava.com

సేవాభారతి, సికింద్రాబాద్.
ఫోన్. 9704870703

Regd. No. 233 / IV / 2015

# సుఖీభవ

స్వచ్ఛంద సేవా సంస్థ

Ph. : 9492385240

గాంధి హాస్పటల్, సికింద్రాబాద్ నందు

# నిత్య అన్నదాన కార్యక్రమము

సుఖీభవ అను మా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నగర పేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమములు నిర్వహించుచున్నాము.

ఈ కార్యక్రమములో భాగంగా గాంధి హాస్పటల్, సికింద్రాబాద్‌లో గల శివానంద ఆశ్రమం నందు ప్రతిరోజు రాత్రి 7 గం.లకు రోగుల సహాయకులకు ఉచితంగా ఆహారం (నిత్య అన్నదాన కార్యక్రమము) పథకం ప్రారంభించుట జరిగినది.

ఈ ప్రారంభ కార్యక్రమమునకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ లక్ష్మారెడ్డి గారు, చలనచిత్ర పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ టి. శ్రీనివాస యాదవ్ గారు, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ టి. పద్మారావు గారు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె. లక్ష్మణ్ గారు, గాంధీ హాస్పటల్ సూపరింటెండెంట్ శ్రీ డా. జె. వెంకటేశ్వర రెడ్డి గారు మరియు ఇతర ప్రముఖులు, గాంధి హాస్పటల్ డాక్టర్లు, సిబ్బంది హాజరైనారు.

రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుండి గాంధి హాస్పటల్‌కు చికిత్స నిమిత్తం వస్తున్న రోగుల సహాయకులలో అనేక మంది సరైన ఆహారం లేక, తినడానికి డబ్బులు లేక కేవలం నీరు త్రాగి రోజులు గడుపుచున్నారు. గాంధి హాస్పటల్‌కు చికిత్స కోసం వచ్చుచున్నవారు అందరూ కడు నిరుపేదలే. వారికి తగిన సహాయం చేయుట మన బాధ్యతగా గుర్తించి మ సంస్థకు తగిన నిధులు లేకపోయినను ఈ పథకం ప్రారంభించుట జరిగినది.

ఈ కార్యక్రమము విజయవంతంగా నిర్వహించుటకు గాను మీ అందరినుండి సహాయ సహకారములు కోరుచున్నాము.

మీరు సహృదయముతో ఈ కార్యక్రమమును గౌరవించి మీకు తోచినంత డబ్బు లేదా ఆహార సంబంధ వస్తువులు మాకు అందించినచో ఈ కార్యక్రమమును విజయవంతంగా, నిర్విఘ్నముగా నిర్వహించగలము.

చిన్నగా ప్రారంభమైన ఈ కార్యక్రమమును మరింత విస్తృతపరచి గాంధీ హాస్పటల్ మొత్తము అందరికి నిరంతరాయంగా (తిరుమల తిరుపతి దేవస్థానం వారు చేయుచున్నట్లుగా) ఉచితంగా ఆహారం అందించుటకు ప్రణాళిక చేయబడినది. అంతే కాక మీరు చేయుచున్న సహాయముతో పేషెంట్లకు అవసరమైన చేతి కర్రలు, వాకర్లు, స్ట్రెచర్లు మరియు ఇతర వస్తువులు ఉచితంగా ఇవ్వబడును.

## ఇతర సేవా కార్యక్రమములు

- ❑ పేషెంట్లకు పండ్లు పంచుట, నిరుపేదలకు దుప్పట్లు, స్త్రీలకు చీరలు పంచుట.
- ❑ డాక్టర్ల సహాయంతో మురికివాడలలో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించుట.
- ❑ మీ ఇంటినందు వాడిన తరువాత అవసరం లేదు అనుకున్న ఏదైనా వస్తువులు (స్టీలు, ప్లాస్టిక్, ఇనుప, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్‌కు సంబంధించిన ఏ వస్తువైనా ఇవ్వవచ్చును) మరియు వాడిన బట్టలు (ఏ వయసు వారివైనా లేదా ఏ సైజువైనా) మాకు అందించినచో వాటిని మేము సేకరించి మురికివాడలలో నివసించే పేదవారికి వారి ఇంటివద్దకు వెళ్ళి పంచగలము.
- ❑ పేద ప్రజలకు ఎన్నో సహాయ కార్యక్రమములు చేయవలెనని కోరిక ఉండి, సమయం లేకపోవుట వలన చేయలేకపోతున్నవారు ఈ కార్యక్రమంలో పాలుపంచుకొనవచ్చును.
- ❑ ప్రతి రోజు మేము చేయుచున్న కార్యక్రమములు, ఫొటోలు, దాతల వివరములు తేదీల వారీగా, మరియు ఇతర పూర్తి వివరములు మా వెబ్ సైట్ నందు చూడవచ్చును.
- ❑ మీ సహాయ సహకారాలే మా స్వచ్ఛంద సేవా సంస్థ అభివృద్ధికి మరియు కొంతమంది ప్రజలకు సేవ చేసే భాగ్యము కలిగించును. మీ సహాయం ధన రూపేణా, ఆహార సంబంధ వస్తు రూపేణా లేక ఏ ఇతర వస్తు రూపేణా చేయవచ్చును.

**దేవుడు మనకు సరిపోయినంత మరియు కావలసినంత ఇచ్చాడు.**
**దాని నుండి మనం పేద ప్రజలకు కొంత సహాయం చేద్దాము.**

రిజిష్టర్డ్ ఆఫీస్ : C-30, తిరుమల టవర్స్, గాంధినగర్, గోల్కొండ క్రాస్ రోడ్స్,
ఆర్టీసీ క్రాస్ రోడ్స్ దగ్గర, హైదరాబాద్ - 500 080.
Web : www.sukheebhava.com
Ph. : 9492385240, 9247179343, 040-65946464, 040-27675197